RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 234 శనివారం జూన్ 21 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH




# నేరేడుచర్ల లో కొత్తదందా...!

- అక్రమ వసుళ్లకు పాలు పడుతున్న మీసేవ కేంద్రాలు
- అందిన కాడికి దోచుకోవడంలో నేరేడుచర్ల అడ్డగా మీసేవ కేంద్రాలు
- రేషన్ కార్డ్ అప్లై చేయాలంటే వాళ్లు చెప్పినంత ఇయాల్సిందే
- అదుపు అడ్డు లేకుండా అందిన కాడికి దోచుకోవడంలో వాళ్ల స్టైలే వేరు




మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల, జూన్ 21: తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు లభించాలంటే రేషన్ కార్డు కచ్చితంగా ఉండాల్సిందే. మీసేవ కేంద్రాలకు వెళ్లి కొత్త రేషన్ కార్డు అప్లై చేయాలంటే ప్రతి మీ సేవ కేంద్రంలో ఒక రేటు ఉంటుంది ఇష్టానుసారంగా వ్యవహరించింది కాకుండా దురుసుగా ప్రజల మీదికి ప్రవర్తించడం. మీకు రేషన్ కార్డు కావాలా అయితే నేను చెప్పినంత అమౌంట్ కొట్టాల్సిందే. మీసేవ కేంద్రాలే కాకుండా ఎమ్మార్వో ఆఫీసులలో కూడా మధ్యవర్తులతో కంప్యూటర్ ఆపరేటర్ రేషన్ కార్డు సిస్టంలో అప్లోడ్ చేయాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే అని. పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. పేదలు మాత్రం డబ్బులేక రేషన్ కార్డుకు 2



# నేరేడుచర్ల మండలంలో మీసేవలో జోరు..




**మొదటి పేజీ తరువాయి** దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం అవుతుంది నేరేడుచర్ల మండలంలో మీసేవ కేంద్రాలు ఈ తరహా వసుళ్ళ పర్వం కొనసాగుతుందని ఆరోపణలు. పూర్తి వివరాలు. మరో ఎపిసోడ్ 2లో.....




## ప్రజల అమాయకత్వమే ఆసరాగా దందాలు

-గ్రామాలలో చోటా మోటా పైరవుకారులదే అవ్వ
-రేషన్ కార్డుల పేరిట దళారుల వసూళ్ల పర్వం
ప్రజల అమాయకత్వతమే ఆసరా దందాలు
-గ్రామాలలో రేషన్ కార్డు కోసం వెయ్యిలలో డబ్బులు తీసుకుంటున్న చోట మోట నాయకులు
-ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో లబో దిబోమంటున్న రేషన్ కార్డు బాధితులు
-మీరు ఆధార్ కార్డు జిరాక్స్ ఇస్తే చాలు అన్ని తామే చూసుకుంటాం.
-పైసలు కొట్టు రెండు రోజుల్లోనే కొత్త రేషన్ కార్డు పట్టు

అవినీతి దందాకు కొత్త రేషన్ కార్డు తెరలేపారు అర్హులైన ప్రతి ఒక్కరికి సర్కార్ రేషన్ కార్డును మంజూరు చేస్తుంది. ఇందుకోసం ప్రజలు ఎవరు దళారులను ఆశ్రయించొద్దు.రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే అధికారులకు ఫిర్యాదు చెయ్యండి..

# సొంత భవనం నిర్మించాలి

జూపాడు బంగ్లా జూన్ 20 ప్రజాప్రతినిధి:– జూపాడు బంగ్లా మండలంలో రైతులు అత్యధికంగా వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్నారని వారికి అందుబాటులో మండల వ్యవసాయ కార్యాలయం నకు సొంత భవనం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాడుబడ్డ భవనంలో ఉండటం వల్ల అధికారులు ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారని తక్షణమే మండల వ్యవసాయ కార్యాలయానికి నూతన భవనం నిర్మించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య కు ప్రజా సమస్యల



పరిష్కార వేదికలో సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, మాగబుల్ బాషా లు వినతి పత్రం అందించారు.

# సిద్దేశ్వరం చెంచులను ఐటిడీఏలో చేర్పించండి

జూపాడు బంగ్లా జూన్ 20 ప్రజా ప్రతినిధి:–జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరా ఈరోజు జూపాడు బంగ్లా లో జరిగిన ప్రజా వేదిక లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే గిత్తా. జయసూర్య వారికీ ప్రజల సమస్యలు గురించి చెప్పడం జరిగింది. అందులో భాగంగా, కొన్ని సమస్యలు, ఒకటి సిద్దేశ్వరం చెంచులను ఐటీడీఏలో చేర్పించాలని డిస్టిక్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు కోరారు. జూపాడుబంగ్లా మండలంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గౌరవ శాసనసభ్యులు గిత్త జయసూర్య వారికీ వినతి పత్రం సమర్పిస్తూ ఈ సందర్భంగా ఈవీఎంసీ మెంబర్ లింగాల నాగరాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పారుమంచాల మజారా గ్రామమైన సిద్దేశ్వరం గ్రామంలో దాదాపుగా 20 కుటుంబాలు



చెంచులు నివాసం చేసుకుని జీవిస్తున్నారని వారు ఐటీడీఏలో లేనందున ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వర్తించడం లేదని ఐటిడిఏ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు వెంటనే గ్రామాన్ని సందర్శించి వారిని ఐటీడీఏలో చేర్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ గారికి విన్నవించిన గ్రామాన్ని సందర్శించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు

RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 473 శనివారం 21 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## నేడే యోగా డే

**విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**ట్రాఫిక్, జనసంద్రత నివారణకు రెండు రోజులు సెలవు**

**ఆర్కే బీచ్ వద్ద కార్యక్రమంలో పాల్గొనున్న ప్రధాని, కేంద్ర మంత్రులు, ప్రముఖులు**

**ముందస్తుగా చేపల వేట నిషేధం**

**భద్రతా వలయంలో నగరం**



అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు తుదిదశకు చేరాయి. యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్ ఇతివృత్తంతో ప్రభుత్వం యోగా డే నిర్వహిస్తోంది. సుమారు 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పెద్దఎత్తున జనం తరలిరావడంతోపాటు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రణాళిక బద్ధంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

2

## ప్రధాని మోదీకి ఘన స్వాగతం

**విశాఖ చేరుకున్న ప్రధాని మోదీ**

**స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, మంత్రులు పవన్ కల్యాణ్, లోకేశ్**



2

ప్రధాని మోదీ విశాఖకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రధాని ఐఎన్ఎస్ డేగకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో చోళ గెస్ట్ హౌస్‌కు వెళ్లారు. రాత్రికి అక్కడే బస చేయనున్నారు.




**రాజకీయ మంటలు రేపుతున్న బనకచర్ల ప్రాజెక్టు**

**రేవంత్‌రెడ్డి వర్సెస్ కేసీఆర్ మధ్య పొలిటికల్ వార్**

**బనకచర్లకు వ్యతిరేకమంటున్న బీఆర్ఎస్**

**చేసిందంతా గత ప్రభుత్వమే అంటున్న కాంగ్రెస్**

**తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను చిత్రీకరించేందుకు కాంగ్రెస్ వ్యూహం**

**ఏపీలో జగన్‌ను సీమ ద్రోహిగా ఎత్తిచూపే పనిలో కూటమి సర్కార్**

> కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో గోదావరి జలాలపై రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 2017, 2019లో జరిగిన సమావేశాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అంగీకరించారన్నది రేవంత్ రెడ్డి ప్రధాన ఆరోపణ. ఇది తెలంగాణ ప్రయోజనాలను కాలరాయడమే కాకుండా, తెలంగాణను వెన్నుపోటు పొడవడమే అని కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను చిత్రీకరించి రాజకీయంగా దెబ్బకొట్టే వ్యూహంతో రేవంత్ ముందుకు సాగుతున్నారు.బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గోదావరి జలాలు తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది

**హైదరాబాద్, జూన్ 20,** బనకచర్ల ప్రాజెక్టు అనగానే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద ప్రాజెక్టుగా చర్చల్లో నలుగుతోంది. అయితే ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టే రాజకీయాస్త్రంగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రాజెక్టు విషయంలో తమ వైఖరిపై కుండబద్దలు కొట్టినట్లు వ్యవహరిస్తున్నాయో, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు కూడా అదే పట్టుదలతో వ్యవహారం నడుపుతున్నాయి. ఈ ప్రాజెక్టు అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వర్సెస్ జగన్మోహన్ రెడ్డి మధ్య, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ మధ్య పొలిటికల్ వార్‌గా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతర్గతంగా రాజకీయ దుమారం రేపుతోన్న బనకచర్ల ప్రాజెక్టును రాజకీయంగా ఎలా ఉపయోగపడుతుందా అన్న కోణంలోనే నేతలు ఆలోచన ఉన్నట్టు స్పష్టమవుతోంది.బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రేవంత్ రెడ్డి, ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు తీరని నష్టంగా అభివర్ణిస్తున్నారు. దీనికి ప్రధాన

మిగతా 2లో

## ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా

**చర్చించుకుందామని రమ్మన్నారు!**

**ఒడిశాకు వెళ్లడమే తనకు ముఖ్యమని చెప్పా**

**కాంగ్రెస్ పాలనలో దేశంలో సుపరిపాలనకు చోటు లేదు**

**ప్రధాని మోదీ**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. జగన్నాథుడి పుణ్యభూమి అయిన ఒడిశాకు వెళ్లడమే తనకు ముఖ్యమని చెప్పినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ మేరకు రాజధాని భువనేశ్వర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మోదీ మాట్లాడారు.

2

## ఇంగ్లీష్‌తోనే 'సాధికారత'

**ప్రతి బిడ్డకు ఆంగ్లం నేర్పించాల్సిందే**

**ఇంగ్లీష్ నేర్చుకోవడం, మాట్లాడడం సిగ్గు పడే విషయం కాదు**

**అమిత్‌షా వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ కౌంటర్**



2

ఢిల్లీ: 'ఇంగ్లీష్ మాట్లాడేవాళ్లు సిగ్గుపడే రోజు వస్తుంది' అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేరుగా కౌంటర్ ఇచ్చారు. ఇంగ్లీష్? ద్వారా పేదలకు 'సాధికారత' కలుగుతుందని, అదేమీ 'సిగ్గు పడాల్సిన విషయం కాదు' అని అన్నారు. ఇంగ్లీష్‌ను ప్రతి బిడ్డకు నేర్పించాలని స్పష్టం చేశారు.'పేద పిల్లలు



## బలపడిన 'నైరుతి'

**దేశంలో బలపడిన నైరుతి రుతుపవనాలు**

**తూర్పు, మధ్య భారతదేశంలో భారీ వర్షాలు**

**ఏపీ, తెలంగాణలో వర్షాలు**

**దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని ఐఎండీ అంచనా**

**ఉక్కపోత నుంచి ప్రజలకు రిలీఫ్**

**ఢిల్లీలో ఎల్లో అలర్ట్**

2




## బ్యాంకింగ్ వ్యవస్థలోనే లోపాలు

**బ్యాంకింగ్ వ్యవస్థలోనే లోపాలు**

**బ్యాంకింగ్ వ్యవస్థపై అసహనం వ్యక్తం చేసిన తెలంగాణ హైకోర్టు**

**ఎలాంటి సమాచారం లేకుండా ఛార్జీలను మినహాయింపుపై ఓ కంపెనీ పిటిషన్ దాఖలు**

**ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధమన్న పిటిషనర్ తరపు న్యాయవాది**

2

## ఇమడలేకపోతున్నారా ?

**బీజేపీ నుంచి బయటకొచ్చేందుకు సన్నాహాలు**

**పార్టీ సిద్ధాంతాలకు... ఆయన ఆలోచనలకు పొంతనే లేదు...**

**పువ్వు పార్టీలో పదవియోగంపై క్లారిటీకొచ్చిన ఈటెల**



**హైదరాబాద్, జూన్ 20,** ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆయన అందులో ఇమడలేకపోతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఇప్పుడే ఆ పనిచేయకపోవచ్చు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడే ఛాన్స్ ఉందని అంటున్నారు. నిజానికి బీజేపీ సిద్ధాంతాలకు ఈటల ఆలోచనలకు అసలు పొంతన లేదు. ఈటల రాజేందర్ మావోయిస్టు ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రి కాగలిగారు. బీఆర్ఎస్ లో ఉద్యమకాలం నుంచి చేరాల్సి పనిచేసి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు కూడా కేసీఆర్ ఈటల రాజేందర్ కు ప్రయారిటీ ఇచ్చారు. శాసనసభలో పార్టీ నేతగా అవకాశం కల్పించారు తర్వాత కేసీఆర్ వైఖరి వల్లనో, తనకు మంత్రి పదవి ఇచ్చినా తన మాటలు చెల్లుబాటు కావడం లేదన్న అక్కసుతోనే ఈటల రాజేందర్ గులాబీ పార్టీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. కేసీఆర్ కు కాలేలా మాటలు మాట్లాడటంతో కేబినెట్ నుంచి బయటకు పంపారు. దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరాలనుకున్నప్పటికీ అక్కడ తనకు రక్షణ లేదని భావించి ఈటల రాజేందర్ బీజేపీలో అనివార్యంగా

మిగతా 2లో

## ఏపీ వల్లే బనకచర్ల వివాదం

**చంద్రబాబుతో చర్చలకు సిద్ధం**

**కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది**

**ఏపీ కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం**

**గోదావరి – బనకచర్ల అంశంపై ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్**



**ఢిల్లీ:** గోదావరి – బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఆయన చిట్ చాట్?లో మీడియాతో మాట్లాడారు. గోదావరి – బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో చర్చలకు సిద్ధమని వెల్లడించారు.ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దాం : కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని, పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేది కాదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీ ప్రీ ఫీజిబులిటి

మిగతా 2లో

## ఏపీ వల్లే బనకచర్ల వివాదం

రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోందని, బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైందని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దామని, ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దామని కోరారు.రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని, న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దామని, వివాదాల పరిష్కారంలో తనకు ఎలాంటి బేషజాలు లేవని చెప్పారు. ఇద్దరు వ్యక్తులు కాదని, రాష్ట్రాల మధ్య వ్యవహారమని అన్నారు. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలని, విభజన చట్టం ప్రకారం గతంలో ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించామని అన్నారు. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని, పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని అన్నారు. కింది రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్?కి హక్కులు ఉన్నాయంటున్నారని, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని తెలిపారు. జూన్ 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని, కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తామని తెలపారు. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తామని, ప్రధాని మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు నాయుడు సపోర్టు కావాలని అన్నారు. చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని, విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని, బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టని పేర్కొన్నారు.బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. 2016, 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2 జీవోలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని, గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని, 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారని అన్నారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని, కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదని తెలిపారు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదమని, కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని సూచించారు. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని స్పష్టం చేశారు.

## బ్యాంకింగ్ వ్యవస్థలోనే లోపాలు

మన దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థలోనే ప్రస్తుతం లోపాలున్నాయంటూ తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. వేల కోట్ల రూపాయల రుణాలను బ్యాంకు అధికారులు మంజూరు చేస్తున్నారని, కొంతమంది ఎగవేస్తుంటే మంది పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. మంజూరు చేసిన అధికారులపైనే వసూలు చేయాల్సిన బాధ్యత పెడితే వ్యవస్థలో కొద్దిగా అయినా మార్పు వస్తుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. సాధారణ, మధ్యతరగతి ప్రజలు రుణాలు తీసుకుంటే ఛార్జీల పేరుతో భారం వేస్తారని, అంతేగాకుండా లోన్ ముందు తీర్చేసినా, జాప్యం చేసినా జరిమానాల పేరుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయని హైకోర్టు వ్యాఖ్యలు చేసింది. ఇంటి రుణం తీసుకుంటే చివరికి డాక్యుమెంట్ తీసుకునేటప్పుడు కూడా మనమే ఛార్జీలు చెల్లించాల్సి వస్తోందందని తెలిపింది. హైదరాబాద్‌లోని సనత్‌నగర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ముందస్తు చెల్లింపులకుగాను ఎలాంటి సమాచారం లేకుండా ఛార్జీలను మినహాయించుకోవడాన్ని సవాలు చేస్తూ ఉత్తమ్ ధాతు ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఆస్తులను హామీగా ఇచ్చి తీసుకున్న రుణాన్ని ముందుగానే చెల్లించినందుకుగాను రూ. 1.16 కోట్లను కంపెనీ ఖాతా నుంచి బ్యాంకు మినహాయించుకుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇది ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధమని, జరిమానాతోపాటు వడ్డీ సహా నగదు మొత్తాన్ని వాపసు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.
వాదనలను విన్న న్యాయమూర్తి బ్యాంకింగ్ వ్యవస్థలోనే లోపాలున్నాయని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఛార్జీల పేరుతో సామాన్యుడిపై భారం వేస్తున్నాయన్నాయని, వేల కోట్లు తీసుకుని ఎగవేసిన వారి నుంచి రుణాలు వసూలు చేయలేకపోతున్నారని, అలాంటప్పుడు మంజూరు చేసిన బ్యాంకు అధికారే వసూలుకు బాధ్యత తీసుకోవాలంటే అప్పుడు రుణాలు సక్రమంగా మంజూరవుతాయన్నారు. కౌంటర్లను దాఖలు చేయాలని ఆదేశిస్తూ : ప్రస్తుత కేసులో ఆర్బీఐతో పాటు బ్యాంకు అధికారుల వివరణను పరిశీలించాల్సి ఉందన్నారు. ప్రతివాదులైన ఆర్బీఐతోపాటు ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులకు నోటీసులు జారీ చేసి కౌంటర్లను దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను న్యాయమూర్తి వాయిదా వేశారు.

## ఇంగ్లీష్‌తోనే 'సాధికారత'

ఇంగ్లిష్ నేర్చుకోవాలని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు కోరుకోవడం లేదు. ఎందుకంటే పేదలు ఇంగ్లిష్ నేర్చుకుని పాలకులను ప్రశ్నించడం, ముందుకు సాగడం, సమానత్వం పొందడం వారికి ఇష్టం లేదు.'నేటి ప్రపంచంలో మాతృభాషతో పాటు ఇంగ్లిష్ కూడా కచ్చితంగా వచ్చి తీరాలి. అప్పుడే వారికి ఉపాధి లభిస్తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు.'భారతదేశంలో ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, ప్రత్యేకమైన జ్ఞానం ఉన్నాయి. వాటిని మనం కచ్చితంగా గౌరవించాలి. అదే సమయంలో ప్రతి బిడ్డకు ఇంగ్లిష్ నేర్పించాలి. ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడాలంటే, ప్రతి బిడ్డకు సమాన అవకాశం కల్పించాలంటే ఇది మనకున్న ఏకైక మార్గం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.
మాతృభాష మాట్లాడటంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఇంగ్లిష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజ నిర్మాణం ఎంతో దూరం లేదని అన్నారు. దిల్లీలో మాజీ ఐఏఎస్? అధికారి అశుతోష్ అగ్నిహోత్రి రాసిన "మేన్ బూంద్ స్వయం ఖుద్ సాగర్ హూన్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్? షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి పొంది, మాతృభాషల పట్ల గర్వంతో ప్రపంచాన్ని నడిపించాల్సిన సమయం ఆసన్నమైంది' అని ఆయన అన్నారు.

## బనకచర్ల చుట్టూ రాజకీయం

కారణం బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ అని పదే పదే చెబుతున్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చేసిన ద్రోహంగా చిత్రీకరించి, ప్రజల్లో కేసీఆర్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆరోపణలే కాకుండా, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో గోదావరి జలాలపై రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 2017, 2019లో జరిగిన సమావేశాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అంగీకరించారన్నది రేవంత్ రెడ్డి ప్రధాన ఆరోపణ. ఇది తెలంగాణ ప్రయోజనాలను కాలరాయడమే కాకుండా, తెలంగాణను వెన్నుపోటు పొడవడమే అని కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను చిత్రీకరించి రాజకీయంగా దెబ్బకొట్టే వ్యూహంతో రేవంత్ ముందుకు సాగుతున్నారు.బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గోదావరి జలాలు తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. గతంలో ఓ మాట, ఇప్పుడు ఓ మాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని రేవంత్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు అనుమతులు రాకుండా చూస్తామని ప్రకటించారు. టెక్నికల్‌గా, పొలిటికల్‌గా, లీగల్‌గా అడ్డుకుంటామని చెబుతున్నారు. తద్వారా తెలంగాణ పరిరక్షకుడిని తానేనని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తాను తెలంగాణ పరిరక్షకుడిగా, కేసీఆర్‌ను తెలంగాణ ద్రోహిగా చిత్రీకరించడమన్నది రేవంత్ రెడ్డి వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందాన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తమ ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తూనే, అటు జాతీయ స్థాయిలో బీజేపీని కూడా ఈ ప్రాజెక్టు విషయంలో దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అడ్డుకునే విషయంలో అఖిలపక్ష సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఆహ్వానిస్తే హాజరు కాలేదని రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పట్ల చిత్తశుద్ధి లేదని ఆక్షేపించారు. ఈ సమావేశం జరుగుతున్నప్పుడే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను రహస్యంగా కలవడం వెనుక మతలబేంటని ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ ప్రయోజనాలకు కిషన్ రెడ్డి ఆటంకంగా మారారన్న విమర్శలు చేశారు. మోదీ-చంద్రబాబు బంధం కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ఆంధ్రాకు వత్తాసు పలుకుతున్నట్లు రేవంత్ విమర్శలు చేశారు. తద్వారా బీజేపీ కూడా తెలంగాణ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం గమనార్హం.తెలంగాణలో బనకచర్ల ప్రాజెక్టు రాజకీయ మంటలు రేపుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ప్రాజెక్టు రాజకీయాస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుందని చెబుతోన్న చంద్రబాబు, తానే రాయలసీమ పరిరక్షకుడిగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత వై.ఎస్. జగన్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిందని చంద్రబాబు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు పొందే విషయంలో జగన్ ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. జగన్ ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రయోజనాలను విస్మరించారని చెబుతున్నారు. జగన్ తన సొంత జిల్లా కడపకే ఏం చేయలేనిది, రాయలసీమ ప్రాంతానికి ఏం చేస్తారన్నది చంద్రబాబు ప్రశ్న. తద్వారా జగన్ రాయలసీమకు ద్రోహిగా జగన్‌ను ఎత్తిచూపే ప్రయత్నాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రారంభించారు. తమ ప్రభుత్వం రాగానే రాయలసీమ ప్రయోజనాలను పరిరక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో దూకుడుగా తాము ముందుకు వెళుతున్నామనే సంకేతాలు ఇచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు.

## నేడే యోగా డే

విశాఖ: అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు తుదిదశకు చేరాయి. యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్ ఇతివృత్తంతో ప్రభుత్వం యోగా డే నిర్వహిస్తోంది. సుమారు 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పెద్దఎత్తున జనం తరలిరావడంతోపాటు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రణాళిక బద్ధంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నేడు ఆర్కేబీచ్ వద్ద 15,000ల మందితో యోగాసనాల కార్యక్రమంలో ప్రధాని పాల్గొనే ప్రధాన వేదిక సిద్ధం చేశారు. కాళీమాత విగ్రహం నుంచి భీమిలి వరకు సుమారు 23 కిలోమీటర్ల మేర మూడున్నర లక్షల మంది యోగాసనాలు వేసేలా దారి పొడవునా గ్రీన్ మ్యాట్ పరిచారు. ఒకవేళ వర్షం పడితే యోగాకు ఇబ్బంది లేకుండా ఏయూ ప్రాంగణంలో జర్మన్ టెంట్ల కింద 15,000ల మంది యోగా చేసేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రధానితో కలిసి యోగాసనాలు వేసేందుకు శిక్షకులు, విశాఖ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చేవారు ఇవాళ అర్ధరాత్రి నుంచే విశాఖ చేరుకుంటారు. శనివారం ఉదయం 5 గంటల కల్లా వారికి కేటాయించిన గ్యాలరీల్లోకి చేరుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. ఎవరెవరు ఏయే గ్యాలరీల్లోకి వెళ్లాలో ఇప్పటికే ఖచ్చితమైన సూచనలు చేశారు. ఒక్కో గ్యాలరీలో వెయ్యిమంది చొప్పున 376 కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేశారు. ఎవరికి సూచించిన కంపార్ట్‌మెంట్లలోకి వారు మాత్రమే వెళ్లాలని అధికారులు కోరారు.ప్రజలు గందరగోళానికి గురికాకుండా క్యూఆర్ కోడ్‌తో కూడిన సమాచారం అందుబాటులో ఉంచారు. ముందే రిజిస్ట్రేషన్ చేసుకోని వారూ అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరికీ యోగా మ్యాట్‌తోపాటు కిట్, వాటర్ బాటిల్, రెయిన్‌కోట్ ఇవ్వనున్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ప్రతి కిలోమీటర్‌కు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. ప్రతి కంపార్ట్ మెంట్‌లో ఒక శిక్షకుడు, ఇద్దరు పోలీసులు, వైద్య సిబ్బంది, ఒక సహాయకులు ఉండేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.ప్రధాని మోదీ శనివారం ఉదయం 6 గంటలకే ప్రధాన వేదిక వద్దకు చేరుకోనుండగా 7 గంటలకు ఆసనాలు ప్రారంభం కానున్నాయి. ప్రధాన వేదిక వద్ద మోదీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా 50 దేశాలకు చెందిన రాయబారులు, ముగ్గురు కేంద్ర మంత్రులు ఆసనాలు వేయనున్నారు. అతిపెద్ద కార్యక్రమం కావడంతో పదివేల మందితో భద్రతా ఏర్పాట్లు చేశారు. మరో 10,000ల మంది అధికారులు నిర్వహణ బాధ్యతలు పర్యవేక్షిస్తున్నారు. 1300 సీసీ కెమెరాలను రెండు కమాండ్ కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. 40 డ్రోన్లతో పహారా కాయనున్నారు.సముద్రంలో 11 యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది యోగాసనాలు వేయనున్నారు. విశాఖలో జరిగే యోగా డే రెండు అద్భుత రికార్డులను సృష్టిస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు యోగా వేడుకల్లో పాల్గొనేందుకు పలువురు ప్రముఖులు, వివిధ దేశాల రాయబారులు ఇప్పటికే విశాఖ చేరుకున్నారు. ఇందులో పాల్గొనే వారి కోసం ప్రభుత్వం దాదాపు 8000ల ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాలను సిద్ధం చేసింది. మరోవైపు ప్రజలకు సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా సర్వీస్ ప్రొవైడర్లు హైపవర్ సెల్‌టవర్లను ఏర్పాటు చేశారు.

## ఇమడలేకపోతున్నారా...

వచ్చింది. బీజేపీ కేంద్రంలో ఉండటం, తనపై భూముల ఆక్రమణల కేసులు నమోదు కావడంతో ఊపిరి సలపని పరిస్థితుల్లో కమలం పార్టీలో సేద తీరేందుకు సిద్ధమయ్యారు. బీజేపీలో రాను రాను తన పరిస్థితి ఏంటో తెలిసిపోయింది. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి సీనియర్ నేతలను దాటి తనకు అందే అవకాశాలు అంతంత మాత్రమేనన్న అంచనాకు వచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలిచినప్పుడు కూడా ఈటల రాజేందర్ అప్పటి ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడారంటున్నారు. అంతటితో ఆగకుండా తనతో బీఆర్ఎస్ నేతలకు మంచి సంబంధాలున్నాయన్నఈటల, కేసీఆర్ మినహా తనతో అందరూ మాట్లాడుతున్నారని ఒక ఛానెల్ ఇంటర్వ్యూలో చెబుతూ బీజేపీకి సిగ్నల్స్ పరోక్షంగా పంపినట్లయిందని అంటున్నారు. తనకు ప్రాధాన్యత దక్కకుంటే పార్టీ వీడతానని కూడా చెప్పకనే ఆయనచెప్పినట్లు స్పష్టమవుతుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా తనకు రానివ్వకుండా కొందరు అడ్డంపడ్డారని అందుకే బీజేపీలో ఉండి కేవలం పార్లమెంటు సభ్యుడిగానే మిగిలి పోవాల్సి ఉంటుందని ఆయన ఒక అభిప్రాయానికి వచ్చినట్లుచెబుతున్నారు. 2024లో జరిగినలోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్థిగా బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో తన వల్లనే ఎనిమిది పార్లమెంటు స్థానాలు తెలంగాణలో బీజేపీకి వచ్చాయన్న నమ్మకంతో ఉన్న ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి పదవిపై ఆశలు పెంచుకున్నారు. కానీ మోదీ ఈటల వైపు చూడలేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవి వరించింది. బీజేపీలో ఉంటే తన రాజకీయ ఎదుగుదల ఉండదని భావిస్తున్న ఈటల రాజేందర్ ఎంపీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో కూడా తాను ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు అర్థమయింది. బీజేపీలో కొనసాగితే తనకు భవిష్యత్ లోనూ పదవియోగం లభించదని భావించి ఆయన బీజేపీ నుంచి బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అంటున్నారు. ఈటల రాకను బీఆర్ఎస్ నేతలు కూడా కోరుకుంటుండటంతో ఆయన చేరిక ఎంతో దూరం లేదంటున్నారు.

# అందుకే ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా

**చర్చించుకుందామని రమ్మన్నారు!**

**ఒడిశాకు వెళ్లడమే తనకు ముఖ్యమని చెప్పా**

**కాంగ్రెస్ పాలనలో దేశంలో**

**సుపరిపాలనకు చోటు లేదు: ప్రధాని మోదీ**



ఒడిశా: బీజేపీ ప్రభుత్వం పాలిస్తున్న రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని మోదీ చెప్పారు. సుపరిపాలన, ప్రజాసేవలో బీజేపీ సర్కార్ ఒడిశాలో ఏడాది పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. అదే సమయంలో ఇటీవల కెనడాలో జరిగిన జీ7 సదస్సుకు వెళ్లిన విషయాన్ని మోదీ గుర్తుచేశారు. ఆ సమయంలో ట్రంప్ తనకు ఫోన్ చేశారని చెప్పారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారని తెలిపారు.
ఇద్దరం కలిసి విందులో పాల్గొందామని, పలు విషయాలపై చర్చించుకుందామని ట్రంప్ అన్నట్లు మోదీ వెల్లడించారు. కానీ తనకు జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడమే ముఖ్యమని చెప్పినట్లు తెలిపారు. అలా ఆయన ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను తమ సర్కార్ నెరవేర్చిందని మోదీ గుర్తుచేసుకున్నారు.
కాంగ్రెస్ పాలనలో దేశంలో సుపరిపాలనకు చోటు లేకుండా పోయిందని విమర్శలు గుప్పించారు. ఒడిశాలో గత ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అప్పటి ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని వ్యాఖ్యానించారు. ఆ విషయంలో గత సర్కార్ విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని తెలిపారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని చెప్పారు."దేశంలోని 125కు పైగా గిరిజన ప్రాబల్య జిల్లాలు చాలా సంవత్సరాలుగా మావోయిస్టుల ప్రభావానికి గురయ్యాయి. ఈ ప్రాంతాలకు 'రెడ్ కారిడార్' వంటి చెడ్డ పేరు వచ్చింది. ఈ జిల్లాల్లో ఎక్కువ భాగం వెనుకబడ్డ ప్రాంతాలుగా ప్రకటించారు. అప్పటి ప్రభుత్వాలు వాటిని అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకోలేదు. దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన పార్టీ గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేసి, వాటిని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంది" అని ఆయన కాంగ్రెస్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# ముత్యాలమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు



మన ప్రజాప్రతినిధి మెదక్ జూన్ 20: శుక్రవారం మెదక్ పట్టణంలోని 26వ వార్డు అజంపూరలో శ్రీమాత ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ముత్యాలమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి గారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , తాజా మాజీ కౌన్సిలర్ లు గడ్డమీద. యశోద కృష్ణ గౌడ్, మామిళ్ల. ఆంజనేయులు,కొట్టాల. విశ్వం, ఆర్కే.శ్రీనివాస్,భీమరి.కిషోర్, వంజరి.జయరాజ్,పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్,లింగారెడ్డి,జుబేర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కసాపురం. మధు,వేణు,రంజిత్,లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ నిర్వహించే విధులు,రికార్డ్స్ గురించి అవగాహన కల్పించిన కొమరవెల్లి ఎస్ఐ రాజు ఈ సందర్భంగా ఫిర్యాది ఎలా స్వీకరిస్తారు,కేసు నమోదు,ఎఫ్ఐఆర్, ఒక వ్యక్తి పై కేసు నమోదు అయితే ఎన్ని రికార్డులలో అతని పేరు ఉంటుంది,పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ ఎలా జరుగుతుంది పోలీసులు నిర్వహించే విధులు పెట్రోల్ కార్,బ్లూ కోల్ట్స్, రైటర్, సెక్షన్ ఇన్చార్జి విధులు, డయల్ 100 కాల్ వస్తే పోలీసులు ఏ విధంగా సంఘటన స్థలానికి చేరుకుంటారు, ప్రజల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థి దశలో ఏదైనా కేసు నమోదు అయితే ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉండదు అని మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు.పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ గురించి కూడా అవగాహన కల్పించారు.మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ ఎన్నిక



మనప్రజాప్రతినిధి //దినపత్రిక ,చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున స్థానిక అక్షయ హాస్పిటల్ యందు డాక్టర్ కాశెట్టి మంజుల అధ్యక్షతన ఐఎంఏ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎన్నిక నిర్వహించడం జరిగింది అధ్యక్షులుగా డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్,ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఏడెల్లి సంతోష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తుంగ రఘునందన్ రానా, కోశాధికారిగా డాక్టర్, కాశెట్టి మంజుల, ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ప్రజల పక్షాన ప్రజల ఆరోగ్య కోసమే అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వృత్తిపరంగా డాక్టర్లకు ఎదురయ్యే సమస్యల పట్ల దృష్టి సారిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తుంగ శ్వేత, డాక్టర్ శ్రీ వాత్సవ, డాక్టర్ సతీష్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ సాయి తేజ పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్య జిల్లా కలెక్టర్




మనప్రజాప్రతినిధి//మెదక్ జూన్ 20: బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా 2025-26 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు 03,05,08, తరగతులు యందు ప్రవేశాల కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా సీట్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశాల కొరకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ చిన్నారులతో లాటరీ తీయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య భవిష్యత్తులో ఉన్నత విద్యకు పునాదులు

**-78 మంది దరఖాస్తుల స్వీకరణ.లక్కీడ్రా ద్వారా 49 మంది ఎంపిక**

**-03,05,08, తరగతులు యందు ప్రవేశాల కొరకు కలెక్టరేట్ కార్యాలయంలో లక్కీడ్రా ద్వారా నిర్వహణ**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



వేస్తుందని ఎంపికైన విద్యార్థులకు గొప్ప వరంగా పేర్కొన్నారు. మూడో తరగతి యందు 27 మంది దరఖాస్తు చేసుకోగా 25 మంది ఎంపికయ్యారని, ఐదవ తరగతి యందు 38 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది ఎంపికయ్యారని , ఎనిమిదో తరగతి యందు 13 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది విద్యార్థినీ విద్యార్థులను లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడ జరిగిందన్నారు .ఈ సందర్భంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఈ సందర్భంగా అభినందించారు. ఎంపిక కాని విద్యార్థులు నిరాశ చెందకుండా కార్పొరేట్ సాయి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన విద్యా బోధన జరుగుతుందని , కాబట్టి అందులో చేర్పించాలన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు

# భూ భారతీ దరఖాస్తులు మరో మూడు రోజులు స్వీకరించాలి



నేరేడుచర్ల(మన ప్రజాప్రతినిధి దినపత్రిక ) : -వ్య.కా.సంబి నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి భూ భారతి సదస్సును గ్రామ గ్రామాన నిర్వహించడం హర్షణీయమని, దురదృష్టవశాత్తు అట్టి సదస్సులో పాల్గొనలేకపోయిన రైతాగానికి మరో మూడు రోజులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాడు విజ్ఞప్తి చేశారు భూ భారతి సదస్సులో పాల్గొలేకపోయిన నిరుపేద రైతుల, వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరిగిన భూభారతి సదస్సులు నిర్వహించినప్పటికీ ఆరోగ్య కారణాలవల్ల మరి ఇతర కారణాల వల్ల దరఖాస్తు చేసు కోలేకపోయిన వివిధ గ్రామాల్లోని రైతులకు మరొక మూడు రోజుల గడువు పెంచి అందరి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. సమయానికి గ్రామాల్లో లేకపోవడం, వల్ల మాత్రమే దరఖాస్తు చేసుకోలేకపోయారని కావాలని ఏ రైతు కూడా నిర్లక్ష్యం చేయడని అధికారులు గుర్తించాలని అందువల్ల గ్రామాల్లో మిగిలిపోయిన రైతాంగానికి మరొక అవకాశం కల్పించాలని కోరిన వెంటనే సంబంధిత పై అధికారులతో స్థానిక తహసిల్దార్ సంప్రదించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఇంకా కొన్ని వందల మంది రైతులు దరఖాస్తు చేసుకోక మదన పడుతున్నారని వారి ఈతి బాధలు గమనంలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్కు జిల్లా మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మంద సైదమ్మ బొల్లెద్దు శైలజ మహమ్మద్ ఖాసిం కే శంకర్ బొలిశెట్టి నాగయ్య బొలిశెట్టి రమేష్ దుద్దూరి సైదమ్మ రేఖ లలిత దండగల బుజ్జమ్మ కట్కూరు జానకి రాములు మాలోతు సైదా మాలోతులక్ష్మి పాల్గొన్నారు

# చుంచనకోట గ్రామంలో రచ్చబండ



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని చుంచనకోట గ్రామంలో భారతదేశ నవనిర్మాత ప్రధాని నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సుపరిపాలన బిజెపి వికసిత్ భారత్, రచ్చబండ కార్యక్రమం శుక్రవారం రోజున చుంచనకోట గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మడికొండ శ్రీనివాసరావు,చేర్యాల రూరల్ అధ్యక్షులు వడ్లకొండ సంజవులు గౌడ్, మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో వెళ్తుందని, మొన్న జరిగిన పాకిస్తాన్తో యుద్ధం లో విజయం సాధించడం మోడీ నాయకత్వ లక్షణమని అన్నారు ప్రపంచంలో భారతదేశం నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఉన్నదని దానిని రెండవ స్థానంలోకి తీసుకు వెళ్లే సత్తా మోడీకే ఉన్నదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గుంటి రాములు, పండుగ రాకేష్,బిజెపి సీనియర్ నాయకులు కురారం బాల నర్సయ, గర్నేపల్లి సందీప్,కాసుల మల్లేశం,తదితరులు పాల్గొనడం జరిగింది.

# కత్తి కార్తిక గౌడ్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మనప్రజాప్రతినిధి//నార్సింగి:నార్సింగి మండల కేంద్రంలో అబ్దుల్ ఖయ్యూమ్ (19) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్సింగి మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షులు కుమ్మరి బాబు, పెంటయ్య, ఎండి ఫరీద్, ఎండి జమీర్, అబ్దుల్ రహమాన్, తిప్పనబోయిన రాజు, జంగం రాజు,భూమయ్య, ఓం ప్రకాష్, భాషా నాయక్, పరశురామ్,దుబ్బ రాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన కత్తి కార్తిక గౌడ్





మనప్రజాప్రతినిధి//నార్సింగి:నార్సింగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కాజీపల్లి మల్లేష్ యాదవ్ మనవడు కాజీపల్లి మధుసూదన్ (23) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్సింగి మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షులు కుమ్మరి బాబు, పెంటయ్య, ఎండి ఫరీద్, ఎండి జమీర్, అబ్దుల్ రహమాన్, తిప్పనబోయిన రాజు, జంగం రాజు,భూమయ్య, ఓం ప్రకాష్, భాషా నాయక్, పరశు రామ్,దుబ్బ రాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.


# ఆర్థిక సాయం చేసిన కత్తి కార్తీక గౌడ్





మనప్రజాప్రతినిధి//నార్సింగి :నార్సింగి మండలం వల్లభాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో పోచమ్మల రాములు కు తీవ్ర గాయాల వారి భార్య పోచమ్మల మరియవ్వ (54) మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్సింగి మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షులు కుమ్మరి బాబు, పెంటయ్య, ఎండి ఫరీద్, ఎండి జమీర్, అబ్దుల్ రహమాన్, తిప్పనబోయిన రాజు, జంగం రాజు,భూమయ్య, భాషా నాయక్, పరశురామ్,దుబ్బ రాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలు




మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 20 జూన్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి, పసుల వెంకన్న, బాలపోచయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కర్ణాకర్ రెడ్డి,మైనర్టీ మండల అధ్యక్షులు జమాల్,ఫిషరీస్ చైర్మన్ మల్లేశం, కాసుపాక రమేష్, టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం, వీరేశం,అనిల్, విజయ్, పలు గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పూర్ణచందర్ చేతుల మీదుగా చెక్కుపంపిణీ



మన ప్రజాప్రతినిధి//సిరిసిల్ల:సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ చేతుల మీదుగా 17 వ వార్డుకు చెందిన కటుకం అశోక్ కి రూ.18,000/- ల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా %జవీ% రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న అశోక్ గారు సిరిసిల్ల శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ వార్డు అధ్యక్షులు పంతం శ్రీనివాస్ గారు, వార్డు సభ్యులు కోమాకుల ఆంజనేయులు గారు, గడ్డం సుధాకర్ గారు గారు, సింగం శరత్ గారు, ఎదుల భద్ర, గడ్డం రఘు , పంతం ప్రశాంత్, గజ్జెల్లి అజయ్ గారు పాల్గొన్నారు.

# 23న పెన్షనర్ల నిరసన



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 20 : పెన్షనర్లను విభజించి పాలించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. ఆ సంఘం శుక్రవారం సత్తుపల్లి లోని కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించింది.కొత్త పెన్షన్ విధానాన్ని బిల్లు రూపంలో పార్లమెంటులో 2025లో ప్రవేశపెట్టిందని అది చట్టంగా మారి పెన్షనర్ల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.పెన్షనర్లను కొత్త పాతలుగా విభజించి నిర్ణయాలను తీసుకునే అధికారాన్ని కేంద్రం హస్తగతం చేసుకుంటున్నదని,దీన్ని నిరసిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కేంద్ర విధానాలను అడ్డుకోక పోతే భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం కూడా ఇదే విధానాలను అనుసరించే ప్రమాదం ఉన్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన కేంద్ర, రాష్ట ప్రభుత్వాలకు తెలియచేయాలని సమావేశం లో పసల్గొన్న నాయకులు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు,కమలకుమారి,అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి,ఏయస్.ప్రకాశరావు,బోడేపూడి బాబు,బూరుగు దాసు,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి :నేరేడుచర్ల మండల, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోభారీ నీటిపారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి 63వ పుట్టినరోజు వేడుకలు నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ ఎక్స్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి నేరేడుచర్ల టౌన్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి కొనతం చిన్న సీతారాం రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితసైదిరెడ్డిమార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ కత్తి శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంచెట్ల రమేష్ బాబు మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు జంగిలి వెంకటేశ్వర్లు చింతమల్ల సైదులు మాజీ కౌన్సిలర్లు రణపంగు నాగయ్య పాండు నాయక్ కొనతం రాంరెడ్డి నూకల వెంకట్ రెడ్డి కొనతం నర్సిరెడ్డి తోట శ్రీనివాస్ సంకలమద్ది లీలా మనిషా రెడ్డి భార్గవ్ సైదులు వీరబాబు గంట సైదులు మచ్చ రవి కార్తీక్ వెంకన్న శ్రీకాంత్ సుక్కి గుంటూరు శీను మాలాద్రి చౌదరి వెంకట సైదులు కొండ రాము వెంకటరెడ్డి ఆర్కె తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 20,:చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో శ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,ముగ్గులు పోసిన కాంగ్రెస్ పార్టీ,మండల జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు కర్రె స్వామి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరం ఉందని, గత ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టకపోవడంతో,ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడం జరిగిందిఅని అన్నారు, అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట, ప్రతి పథకం ప్రజల వద్దకే వెళు తుందిఅని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల , మా గ్రామానికి 15 మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి మెదక్ జిల్లా నూతన మంత్రివర్యులు వివేక్ కు,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డికి, చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల్ కమిటీకి, కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, మండల ఏఈ, మహమ్మద్ రియాజ్, గ్రామ కార్యదర్శి ప్రవంతి, ఇందిరమ్మ కమిటీ, మెంబర్స్, శ్రీనివాస్, స్వామి, నర్సింలు, రాజేశ్వరి, సౌందర్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశం, నరేష్, కే స్వామి, సురేష్, జె స్వామి, స్వామి, యాదగిరి,లక్ష్మణ్,అంజి, నర్సింలు, వెంకట్, దుర్గయ్య, శేఖర్, నర్సింలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్య కార్యకర్తల సమావేశం...



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం శుక్రవారం రోజున ఉదయం పది గంటలకు నర్మేట మండలంలోని అమ్మపూరం రోడ్డు కేఎఆర్ గార్డెన్ లో జనగామ జిల్లా కాంగ్రేస్ ఎ ా రీ ట అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జ్,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఆధ్వర్యంలో. ముఖ్య అతిథులు జనగామ జిల్లా ఇన్చార్జ్ అబ్జార్వర్లు ఏమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకన్ లింగమ్ యాదవ్, నాయకత్వంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా నర్మేట తరిగొప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి,చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసి రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపెల్లి కుమారస్వామి,మండల ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి బాలచందర్ గౌడ్,నర్మేట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు,తరిగొప్పుల గ్రామ అధ్యక్షులు పండుగ కనకయ్య,నర్మేట్ట గ్రామ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్,తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# మోదీ,చంద్రబాబుపై భగ్గుమన్న బీఆర్ఎస్ నాయకులు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:నీళ్లు దోచుకెళ్లే చంద్రబాబు మోదీల తప్పులేదు కానీ, నీళ్లు తెచ్చిన కేసీఆర్, హరీష్ రావు ను ఉరి తీయాలా? ఆంధ్రాకి తరలిపోతున్న గోదావరి నదిని ఆపి, తెలంగాణ రైతాంగానికి నీరు ఇవ్వడం కేసీఆర్ గారు చేసిన తప్పా..?బిఆర్ఎస్ పార్టీ 37వ వార్డు కుటుంబ సభ్యులు..ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అసలు నువ్వు తెలంగాణోనివేనా మేడిగడ్డలో పిల్లర్ కుంగితేనే హరీష్ రావు గారి గుండె పీకాలంటే ఎస్ఎల్బీసీ టన్నెల్లో 8 మంది చనిపోయినప్పుడు నీకు నీ మంత్రివర్గానికి సోయ్ లేదా, తెలంగాణకి జీవనాధారమైనటువంటి మహా కాళేశ్వరాన్ని పట్టుకొని కూలేశ్వరం అని వెకిలి మాటలు మాట్లాడే నువ్వు, "మా కాళేశ్వరం" అని మాట్లాడడానికి అర్హుడివేనా అంటూ మండిపడ్డారు, బనకచర్ల ఎక్కడుందో కూడా తెలియకుండా అఖిలపక్షం పెట్టి ఆంధ్ర ప్రభుత్వానికి ఎట్ల వత్తాసు పలుకుతారు, కృష్ణ జలాల్లో, మన రాష్ట్ర వాటా ఆంధ్ర ప్రభుత్వం అక్రమంగా వాడుకుంటుంటే ఎందుకు ఆపడం లేదనీ, ఆంధ్ర నీటి దోపిడీని అడ్డుకోమంటే మన నీళ్లు దోచుకెళ్లే చంద్రబాబుకి జై కొడతావా అంటే మండిపడ్డారు, నదుల అనుసంధానం పేరిట 60% కేంద్ర నిధులతో ఆంధ్ర రాష్ట్రం ప్రాజెక్టు కడుతుంటే మోదీ తప్పేమి లేదంటావా అంటూ, తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించడం కాంగ్రెస్ పార్టీకి చేతకాదా అని ప్రశ్నించారు, సొంత ప్రయోజనాలను పక్కన పెట్టి, రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడడం మానేసి ఎంతసేపు గత ప్రభుత్వంపై బురదల్లే ప్రయత్నంలోనే రేవంత్ రెడ్డి ఉండిపోతున్నాడనీ, ఇప్పుడు కూడా బనకచర్ల ప్రాజెక్టు పైన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు గారు ఎక్కడికక్కడ నిలదీస్తున్నాడు కాబట్టే అఖిలపక్ష సమావేశం నిర్వహించారు తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదనీ, ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనైనా అఖిలపక్ష సమావేశం ఎంపీలతో నిర్వహించారా అని ప్రశ్నించారు, అఖిలపక్ష సమావేశం ఎమ్మెల్యేలతో పెడితే హరీష్ రావు గారు వచ్చి ఆధారాలతో సహా బయటపెట్టి రేవంత్ రెడ్డి నోరు మూపిస్తాడనీ మల్ల రేవంత్ రెడ్డి ఇజ్జత్ పోతది కాబట్టి, ఈ అఖిలపక్ష సమావేశం ఎమ్మెల్యేలతో కాకుండా ఎంపీలతో నిర్వహించాడు, మన రాష్ట్రానికి దక్కాల్సిన గోదారి జలాలను అక్రమంగా చంద్రబాబు మోడీ సహకారంతో తీసుకెళ్తుంటే వారి తప్పేమీ లేదనడం, అంతేకాకుండా బనకచర్ల ప్రాజెక్టుకి కారణం కేసీఆర్ గారే అనడం, బాబు మోడీలు కలిసి గోదావరిని దోచేస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం కేసిఆర్ హరీష్ రావు గార్లను ఉరితీయాలని అనడం ఎంత దారుణమని, ఆంధ్రాకి తరలిపోతున్న నీటిని ఆపి తెలంగాణ రైతాంగానికి ఇచ్చినందుకు కేసీఆర్ హరీష్ రావు గార్లను ఉరి తీయాల అంటూ, తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఎందుకు ఇవ్వట్లేదని నిలదీయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా అని అనుక్షణం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను అడ్డుకునే చంద్రబాబుకి పరోక్ష మద్దతు ఇస్తున్న రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా అని వారు నిలదీశారు..ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొనమల్ల రాములు, బత్తుల శ్రీనివాస్, మద్దెల నర్సింలు, సాకి గాంధీ, పిడిశెట్టి మల్లేశం, గుడికందుల నరేష్ , పెర్క నాగరాజు, సందులపురం రాజు, తొంటోళ్ల పరశురాములు, బత్తుల ఆకాష్, సందులపురం శివ, తొంటోళ్ల ధనరాజ్, ఏనుగుల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా పట్ల అవగాహన



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 20:ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక ,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గత 25 సంవత్సరాలుగా సత్తుపల్లిలో ఉచిత యోగా శిక్షణ అందజేస్తున్న రాజరత్నాచారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో యోగాసనాలు , నమస్కారాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు.బెంగళూరులో యోగా శిక్షణ పూర్తి చేసి హైదరాబాదులో వైద్యురాలిగా పనిచేస్తున్న విశ్వశాంతి పూర్వ విద్యార్థిని డాక్టర్ బత్రా భవాని మాట్లాడుతూ...ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగా అంటే కష్టమైన ఆసనాలు కాదు. దానికి వయసుతో సంబంధం లేదు . మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు.అనంతరం రాజరత్నాచారి, బత్రా భవానీ లను విశ్వశాంతి విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

# పెళ్లిరోజు శుభాకాంక్షలు



మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి: వెలిశాల చింతలకుంట తండాకు చెందిన గ్రామీణ వైద్యుడు జాటోతు రమేష్ నాయక్ ప్రమీల గార్ల పెళ్లిరోజు శుభాకాంక్షలు ఘనంగా చేశారు కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి ఆ దంపతులకు శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది వీరు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడినుండో వచ్చి గుడిసెలు వేసుకొని చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే వారికి పండ్లు బ్రెడ్ మరియు నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది వారు మీరు ఇలాంటి పెళ్లి రోజు శుభాకాంక్షలు సుఖ సంతోషాలతో మరెన్నోచేసుకోవాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు గౌరవాధ్యక్షులు జలగం రామచంద్రం గౌడ్ అధ్యక్షులు బాష్పాల మహేందర్ ట్రెజరర్ బేతు ప్రవీణ్ ఎల్ సోమేశ్ జి నాగరాజు ఎస్ ఎం వలి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కబ్జాల నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

-పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి
-ఉప తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత
-అమ్ముల బాల్ నరసయ్య



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: ప్రైవేటు వ్యక్తుల కబంధ హస్తలలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వెంటనే కాపాడాలని, కబ్జా దారుల చేతుల్లోనుండి చెరువు కాలువలను, చెరువు శిఖంలాంటి ప్రభుత్వ భూములను వెంటనే ప్రభుత్వము స్వాధీనం చేసుకొని, గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రజలకు అదనపు రోడ్లు కల్పించడంతోపాటు, నివాసాలకు యోగ్యమైన ప్రదేశాలలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున వెలికట్ట గ్రామంలో జరిగిన భూభారతి సదస్సులో ఉప తహసిల్దార్ కు ఈ విషయాల్లో వినతి పత్రం అందించిన అనంతరం అయన మాట్లాడుతూ చెరువు కట్ట కింది గొలుసు కట్టు కాల్వల లో పేరుకుపోయిన పూడిక మట్టిని తీయించాలని కాల్వలను కూడా వదలకుండ కొందరు కబ్జాలకు పాల్పడుతున్నారని, గ్రామంలో ఉన్నటువంటి గ్రామకంఠం కు సంబంధించిన భూములు ఎవరికి ఇష్టం వచ్చినట్లు ధర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కబ్జాకోరుల నుండి భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని లేదా ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి యేడు వర్షాకాలంలో వెలికట్ట ఊర చెరువు నిండి మత్తడి దూకుతున్న సందర్భాలలో విలువైన పంట భూములు నాశనం అవుతున్న సందర్భాలు చాలా ఉన్నాయని, మత్తడి నీటితో రైతులు నష్టపోకుండా ఉండాలంటే ప్రస్తుతం ఉన్న మత్తడిని చెరువు కట్టకి అటు చివరన మత్తడి నిర్మించాలని తెలిపారు. అటువైపు మత్తడి నిర్మించడం వల్ల చెరువులోని నీటిని వృధా పోకుండా కాపాడుకున్న వాళ్ళం అవుతామని దానివల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమురవెల్లి కనకయ్య, దొమ్మాట రోడ్డ బెల్లమయ్య, అమ్ముల నరసింహులు, పరశురాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులుకు మేలు



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పథకంలో రైతుల భూ సమస్యలు లేకుండా పారదర్శకమైన సేవలు అందించే దిశగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గత వారం రోజుల నుండి ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులకు శుక్రవారం చివరి రోజు కావడంతో తిమ్మారెడ్డిపల్లి తో పాటు వెలికట్టలో గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులను సందర్శించారు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్. స్థానిక తహసీల్దార్ శ్యామ్ అధ్యక్షతన కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ పాల్గొని మాట్లాతు రైతుల పాలిట గుది బండగా మారిన ధరణి స్థానంలో భూభారతి రావడం రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. ధరణి పోర్టల్ పేరుతో గత ప్రభుత్వం చేసిన లోటుపాట్లన్నీ ఈ భూభారతిలో సమర్థవంతంగా, సమస్య లేని వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అన్నాడు. ధరణి రద్దుచేసి భూభారతి తీసుకొచ్చినందుకు రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఇది చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయి అన్నారు. అనంతరం తహసీల్దార్ శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 728 అప్లికేషన్స్ రైతుల నుంచి వచ్చాయి అన్నారు. సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తహసీల్దార్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆకారం సరోజ శ్రీనివాస్, దుంపలపల్లి శ్రావణ్, తిమ్మారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మం, జాప్తినాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు,వార్డ్ మెంబర్ నాగరాజు ఎన్ఎస్యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాను, సంతోష్, కిషన్, మనోజ్ కుమార్ తోపాటు నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పైలెట్ ప్రాజెక్ట్ భూ భారతి సదస్సు ...

- మూడు నుండి ఇరవై వరకు కొనసాగిన భూ భారతి....
- రైతుల నుంచి వినతిపత్రాలను సత్వరమే పరిష్కరిస్తాం...
- పదిహేను రోజులుగా ఊరురా కొనసాగిన రెవిన్యూ సదస్సులో వచ్చిన వినతిపత్రాలు 878...



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల తాసిల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ అన్నారు. ఈ నెల 3వ తేది నుండి ప్రారంభించిన రెవిన్యూ సదస్సులు శుక్రవారంతొ ముగిసినట్లు తెలిపారు. అక్కడక్కడా చిన్న చిన్న చెదురు మదురు సంఘటనలు సహజంగానే జరిగాయి తప్ప మరేమిలేదన్నారు. పదిహేను రోజులుగా కొన సాగిన రెవిన్యూ సదస్సులకు ఆయా గ్రామాల్లో పార్టీలకతితంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు అందగానిలిచి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి తీసుకున్న వినతిపత్రాలను ఉద్దేశించి తహసీల్దార్ మాట్లాడుతూ ఇలా అన్నారు, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో సుమారు ఇప్పటి వరకు 878 వినతిపత్రాలు వచ్చాయాని తెలిపారు. శుక్రవారం చివరి రోజు కావడంతో రెండు బృందాలుగా ఏర్పడి వెలికట్ట, తిమ్మారెడ్డి పల్లి గ్రామాలల్లో నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 21 నుంచి రైతుల వద్ద తీసుకున్న వినతిపత్రాల పరిశీలనను కొనసాగిస్తూ, రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశానుసారం రైతు పొలం వద్దకు ఒక బృందంగా వెల్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# కేసు నమోదుతో ఆత్మహత్యయత్నం





-అక్రమ కేసు నమోదుతో తీవ్ర మనోవేదనకు గురై వ్యక్తి ఆత్మహత్యయత్నం
-బాధ్యులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని తాడూరు గ్రామంలో అక్రమంగా కేసు నమోదు చేయడంతో తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన తాడూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తాడూరు గ్రామానికి చెందిన ఈరు రాజు అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమిని అతని తమ్ముడైన ఈరు రామకృష్ణ అక్రమంగా ఆక్రమించాలని చూస్తున్నాడు. ఇదే క్రమంలో కొద్ది రోజుల క్రితం రామకృష్ణ తన ట్రాక్టర్ తో దౌర్జన్యంగా రాజు పొలం గెట్టు దున్నుతుండగా రాజు, అతని భార్య రమ్య అడ్డుకోబోగా రామకృష్ణ వారిపై దుర్భాశలాడుతూ దాడి చేశారు. తన ఫోన్, కొంత నగదు డబ్బును రాజు తీసుకున్నాడని ఆరోపిస్తూ ఈ విషయంపై చేర్యాల పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశాడు. రాజుతో పాటు అతని భార్య రమ్య పై కేసు నమోదు అయ్యింది. తమపై లేనిపోని బధనాం పెట్టి అక్రమంగా కేసు నమోదు చేసారని తీవ్రమనోవేదనకు గురైన రాజు గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు అతన్ని హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని ఈ సందర్భంగా అతని భార్య రమ్య మాట్లాడుతూ.. తన భర్త ఆత్మహత్యయత్నాని కారణమైన ఈరు రామకృష్ణతో పాటు పురికొలిపిన ఈరు తిరుపతి, ఈరు రామలింగం, నర్రా విజయెందర్ రెడ్డిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా రెవిన్యూ శాఖ



గుంటూరు, చేబ్రోలు జూన్ 20 (మన ప్రజాప్రతినిధి) :-తాసిల్దార్ కె.శ్రీనివాస్ శర్మ ప్రభుత్వం,ప్రజలకు మధ్య వారధిగా రెవిన్యూ శాఖ పనిచేస్తుందని చేబ్రోలు తాసిల్దార్ కె.శ్రీనివాస శర్మ అన్నారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా చేబ్రోలు తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ద్వితీయ రెవిన్యూ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో కె.శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నిటిలోనూ రెవిన్యూ శాఖ అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న శాఖకు ప్రభుత్వం జీవో ఇచ్చి రెవిన్యూ దినోత్సవం జరుపుకునేందుకు నిధులు కేటాయించడం శుభపరిణామం అని తెలిపారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ప్రజా జీవనానికి రెవెన్యూ శాఖతో ముడిపడి ఉంటుందని వెల్లడించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని. ప్రస్తుత విభజన అన్ని శాఖల విధులను గతంలో రెవెన్యూ శాఖ ఒక్కటే నిర్వహించేదని గుర్తు చేశారు. రాజులు, జమీందారుల హయాం నుండే భు సిస్తు రూపేనా రెవిన్యూ వ్యవస్థ కొనసాగుతూ వచ్చిందని నాగరికతకు అనుగుణంగా ప్రభుత్వాలు వ్యవస్థలో సవరణలు చేసి ప్రజలకు సేవలను సులభతరం చేశాయని అన్నారు. భూ వివాదాల సమస్యలకు సభలో కూర్చున్న ప్రజలకు పరిష్కార దిశగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ పెరుగు శ్రీనివాసరావు,మండల సర్వేయర్ సునీల్ కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు మహిళ వెంకటరామరాజు పాల్గొన్నారు.

# అండగా భరోసా కేంద్రాలు



మనప్రజాప్రతిని/రాజన్నజిల్లా జూన్, 20:సిరిసిల్ల పట్టణ పరిధిలోని శ్రీనగర్ కాలనిలో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ గారు శుక్రవారం రోజున సందర్శించి లైంగిక,భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ....పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్ట్, న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. ఎస్పీ గారి వెంట డిసిర్బీ సి.ఐ నాగేశ్వరరావు, భరోసా కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# అధికారుల అండదండలతో ఆక్రమించి పట్టాలు



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని ముస్త్యాల గ్రామంలోని చేర్యాల శివారు ప్రాంతంలో గల పర బావి కుంట సర్వేనెంబర్( 796 )ఇట్టి కుంట కింద వ్యవసాయ భూములు తాత ముత్తాతల కాలం నుండి పంటలు పండించుకొని మా కుటుంబాలను పోషించుకుంటున్నాము. మా గ్రామ పెద్దలుగా చలామణి అవుతున్న గుంటి పోచయ్య, గుంటి అంజయ్య, గుంటి యాదయ్య, సన్నాఫ్ మల్లయ్య,అనే అన్నదమ్ములు మొగుళ్ల ఆగమ్మ,కుమారులైన శ్రీనివాస్,రాములు, వెంకటయ్య, భాస్కర్, ఈ కుంట శిఖాన్ని పూర్తిగా 1990వ సంవత్సరంలో సంబంధిత అధికారుల అండదండలతో ఆక్రమించి పట్టాలు చేయించుకున్నారు దాదాపు ఇరవై ఒక ఎకరం, ముప్పై నాలుగు (21.34) గుంటలు వారి స్వాధీనంలోకి తీసుకున్నారు అనంతరం కుంట కట్టను తెగొట్టి యదేచ్చగా కుంట శిఖాన్ని అనుభవిస్తున్నారు ఈ భూ అక్రమ దారుల నుండి కుంట ను పరిరక్షించాలని సంవత్సరాల తరబడి అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్న ఎవరు పట్టించుకోలేదు చివరకు ప్రజావాణిలో మేము అర్జీలు పెట్టుకోగా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి కట్టగండి ని పూడ్చడానికి నిధులను మంజూరు చేశారు కానీ సదరు అక్రమ దారులు తమ పలుకుబడి ధన బలంతో కుండ మరమ్మతులు జరగకుండా అడ్డుకున్నారు ఆక్రమదారుల నుండి కుంటను కాపాడి కుంట పక్కన ఉన్న కుంట ఆయకట్టు రైతులను ఆదుకోవాల్సిందిగా ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలోముస్త్యాల గ్రామ ఆయకట్ట రైతులు, యువకులు,పాల్గొన్నారు

# 28 మందికి జరిమానా,జైలు శిక్షలు




## -వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా:వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 28 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 28 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.1.13 మందికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు జరిమానా.2.ఒక వ్యక్తి రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన దానికి అతనికి 3000 పైన మరియు పది రోజులు జైలు శిక్ష.3.ముగ్గురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు మరియు మూడు రోజుల జైలు శిక్ష.4.ఒక వ్యక్తికి 3000 ఫైన్ మరియు ఐదు రోజులు జైలు శిక్ష.5.ఆరుగురికి ఒక్కొక్కరికి 4000 ఫైన్ మరియు నాలుగు రోజుల జైలు శిక్షలి.6.నలుగురికి ఒకరికి 3000 పైన మరియు రెండు రోజుల జై శిక్ష జైలు శిక్ష.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గర్భిణీలకు యోగ ఒక వరం



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా:ఈరోజు మహిళా శిశు దివ్యాంగులు వయవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ తరపున జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ జా గారి ఆదేశాలతో ఆడిటోరియంలో గర్భిణీ మహిళలకు బాలింతలకు అంగన్వాడీ టీచర్లకు యోగ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మహిళల ఆరోగ్యాన్ని మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఆర్య జనని అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో భాగంగా ముఖ్యంగా మహిళలు గర్భిణీ సమయంలో బాలింత సమయంలో చేయవలసినటువంటి ప్రత్యేక ఆసనాలు ప్రత్యేక ధ్యానం ప్రత్యేక యోగా పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ పద్ధతులను ఉపయోగించడం ద్వారా పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండడంతో పాటు సాధారణ ప్రసవాలు జరుగుతాయని జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం వివరించారు. అలాగే జిల్లా వైద్యాధికారి రజిత గారు మాట్లాడుతూ యోగ పద్ధతులు నేర్చుకోవడం ద్వారా సాధారణ ప్రసవాలు జరుగుతాయనిచెప్పారు. మన దేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మరియు సిరిసిల్ల జిల్లా సి సెక్షన్ లలో అత్యధిక శాతంతో ముందున్నాయి. కాబట్టి యోగ నేర్చుకోవడం ఆసనాలు ధ్యానం ద్వారా మనం సాధారణ ప్రసవాలకు మళ్ళించవచ్చని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం నుండి డాక్టర్ అంజలి గారు దీప్తి గారు చాలా సాధారణ పద్ధతులతో ఏ విధంగా యోగాను పూర్తి చేయవచ్చు ధ్యానం గురించి కూడా వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చాలా క్షుణ్ణంగా అర్థమయ్యేలాగా ఒక్కో మెట్టు గురించి వివరించడం జరిగింది. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలు గురించి వివరించారు. మంచి సంకీర్తన వినడం మంచి చిత్రాలు చూడడం ఆహ్లాదకర వాతావరణము ప్రశాంత వాతావరణము సమయానికి ఆహారం తీసుకోవడం కనీసం 8 గంటల నిద్ర ఇలాంటివి కూడా తప్పనిసరిగా పాటించాలని సూచించారు.. అలాగే ఈ కార్యక్రమానికి డాక్టర్ సురేంద్రబాబు పీడియాట్రిషన్ అతిథిగా హాజరై పిల్లల ఆరోగ్యానికి మంచి చేస్తాయని యోగా ధ్యానం పద్ధతులు వాడుకుని ఏకాగ్రతను జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని తెలిపారు. అలాగే ఆరోగ్యమే మహాభాగ్యం అని సదస్సుకు హాజరైన అందరు సిబ్బందికి తెలియజేశారు...ఈ కార్యక్రమంలో సిడిపివోలు సౌందర్య ఉమారాణి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ రోజా సూపర్వైజర్లు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బాలకిషన్ ఇన్చార్జ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ , చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ పరమేశ్వర్, సఖి కో ఆర్డినేటర్ మమత, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు

# వెలికట్టలో ఏర్పాటు చేసిన చివరి రోజు రెవెన్యూ సదస్సు




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:భూ సమస్యల నుండి రైతులకు విముక్తి కలిగించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో భాగంగా గత వారం రోజుల నుండి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే, ఇందులో భాగంగా రెవెన్యూ సదస్సుల చివరి రోజైన శుక్రవారం రోజు మండల డిప్యూటీ తహసిల్దార్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి వెలికట్ట గ్రామంలో ఏర్పాటుచేసిన సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులను స్వీకరించామని, వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు,కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, బూరుగుల నరేందర్ రావు, గ్రామరైతులు పాల్గొన్నారు

# ఎంఆర్పిఎస్ నూతన కమిటీ

పాలక వీడు//మనప్రజా ప్రతినిధి: పాలకీడు మండలం లింగాపురం గ్రామంలో పాలకీడు మండల ఇన్చార్జ్ ఇంజమూరి మల్లయ్య మాదిగ కో ఇన్చార్జ్ పోతుగంటి మధుమాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అలింగాపురం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా బోరుబోతుల సుందర్ మాదిగ ఉపాధ్యక్షులుగా బోరుబోతుల రవీందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బోరుబోతుల అంజి మాదిగ, కార్యదర్శిగా అరంగి ప్రభుదాసు మాదిగ,అధికార ప్రతినిధిగా అమరారపు విజయ్ మాదిగ కార్యవర్గ సభ్యులుగా బోరుబోతుల దాసు మాదిగ బోరుబోతుల కిరణ్ మాదిగ రాపోలు శ్రీను మాదిగ పోలే వినోద్ మాదిగ అమరారపు వినోద్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి దానీలు మాదిగ బోరుబోతుల శ్రీను మాదిగ బోరుబోతుల రవీందర్ మాదిగ బోరుబోతుల సుదర్శన్ మాదిగలు సమన్వయం చేయడం జరిగినది



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్:మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ లోని న్యూ రాంనగర్ కాలనీలో బీరప్ప గడ్డలు ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయలతో స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్లైన్ పనులకు, కావేరి నగర్ కల్వర్టు వద్ద చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి లో 16.5 లక్షల రూపాయల వ్యయంతో బాక్స్ డ్రైన్ పనులకు, అదేవిధంగా కావేరి నగర్ కల్వర్టు వద్ద ఇరువైపులా 7 లక్షల రూపాయల వ్యయంతో చైన్ లింకు ఫెన్సింగ్కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ,రాగిడి లక్ష్మారెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాన్సెన్సీ ఇంచార్జ్, విచ్చేసి శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ని అన్ని హంగులతో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, డివిజన్ నీ ఒక ప్రణాళిక అబద్ధంగా సీవరేజ్ పైప్ లైన్లు ల తో , స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్ లైన్లు లతో, బాక్స్ డ్రైన్ లతో, మంచినీళ్ల పైపులైన్లు తదానంతరం సిసి రోడ్లతో అన్ని ప్రాంతాలను అటు బస్తీలు మరియు కాలనీలను సమానంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు. చిల్కానగర్ డివిజన్ ని నియోజకవర్గం లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరి లాల్, డిఈ వినీల్ గౌడ్ ,ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిరెఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బస్తీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి




మనప్రజాప్రతినిధి //ఖమ్మం జిల్లా:జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి 3 నెలల పాటు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో స్టేషన్ చేసే విధంగా చర్యలులి వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించాలి విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు స్టేషన్ లో ఉండేలా చర్యలు చేపట్టి, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతం ప్రజలను ఏ సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు అనే విషయమై మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. వరద తర్వాత పారిశుధ్య నిర్వహణకు సంబంధించి సిబ్బంది, జవాన్ లను ఇళ్ల వారీగా కేటాయించాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన బ్లాంకెట్, బట్టలు, ఆహార సామాగ్రి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేసుకోవాలని అన్నారు. విపత్తుల సమయంలో ప్రజలు ప్యానిక్ కాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా యంత్రాంగంతో ఎలా సహకరించాలి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో విపత్తు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని, వాటి పనితీరు ఒక్కసారి చెక్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సన్నద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్డిఆర్ఎఫ్ బృందం కమాండర్ ఎస్. గౌతం, ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె. జనార్ధన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ,(టిజిఎఎన్,) బి డైరెక్టర్ సందీప్ శాండిల్యమాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో ( టిజీఎఎన్ బి) డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం" సందర్భంగా హైదరాబాదు నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో ( టిజీఎఎన్ బి) డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ.. నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది జూన్ 26 వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని జూన్ 20 నుంచి 26 వరకు వారం రోజుల పాటు రాష్ట్రా, జిల్లాల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, మాదక ద్రవ్య రహిత జీవనం కోసం యువతను, విద్యార్థులకు భాగం కల్పించడం, యోగా, ధ్యాన కార్యక్రమాలు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్ షాప్ లు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, చిత్రలేఖన పోటీ, వ్యాసరచన పోటీలు, సైకిల్/ బైక్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు . విద్యాలయంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి తమ సహకారం ఎల్లవేళలా అందజేయాలని తెలిపారు.




మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు, సరైన జీవన శైలిని అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు,విద్య పురోగతి వైపు చైతన్యవంతం కావాలని విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో తీసుకుంటున్న కార్యక్రమాలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు ,సిఐ స్వామి పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో యోగ దినోత్సవం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపల్ ప్రజలకు నమస్కారం శనివారం 21/06/2025 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్టార్ ఫంక్షన్ హాల్ శివాలయం పక్కన ఉదయం 6 గం. నుండి7:30 ని వరకు జరుగును. నరేంద్ర మోడీ గారు గత పది సంవత్సరాలుగా యోగా మన దేశ సంస్కృతి సంప్రదాయం సంపూర్ణ ఆరోగ్యాన్ని మన దేశ వాసులకే కాకుండా అంతర్జాతీయంగా 208 దేశాలలో ఈ యోగ కార్యక్రమం జరుగుతుందంటే మన ప్రియతమ నరేంద్ర మోడీ గారు మనమే కాదు ప్రపంచంలోనే అందరూ ఆరోగ్యంగా బాగుండాలని సంకల్పంతో మన భారత ప్రధాని పిలుపుమేరకు 11 సం, ని ఈ యోగ డే మన నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ యోగ ప్రతినిధులకు, నాగారం పుర ప్రముఖులకు, కాలనీల అధ్యక్షులకు భాజపా కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొనగలరని మనవి. నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి.




# రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం





మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :విద్యార్థుల సమస్యలపై షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ ఎన్ .క్షితిజ కు కలిసి వినతి పత్రం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షెడ్యూల్లో కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ ఎన్. క్షితిజ ని హైదరాబాద్ లో కలిసి సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికై . డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భవనాల రిపేర్ తెలంగాణ ఖమ్మం జిల్లా మరమ్మతులు అభివృద్ధి చేయాలని న్యూ అంబేద్కర్ భవనం ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేయాలని సమస్యలు తెలియజేసినారు. , విద్యార్థులకు వసతి గృహాలలో వెంటనే అప్లికేషన్లు తీసుకొని అప్లోడ్ చేసి వసతి గృహాల్లో జాయిన్ చేసుకోవాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గవర్నమెంట్ గురుకుల కాలేజీలలో స్కూల్లలో సీట్లు ఇవ్వాలని తక్షణమే విద్యార్థులకు ఉపయోగపడేలా ఉండాలని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితిజ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. దామాల సత్యం.కొప్పుల రామారావు. రఘు. రవి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ కలిసిన టి ఎస్ ఎస్ ఏ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం, కొప్పుల రామారావు,రవి

# అక్రమ మద్యం పట్టుకున్న ఎస్సై కే. సురేష్ బాబు



పాములపాడు జూన్ 20 ప్రజా ప్రతినిధి :- పాములపాడు మండలం బానాకచర్ల గ్రామంలో గురువారం రోజునా వ తేదీన రాత్రి సమయంలో పాములపాడు ఎస్ఐ అయిన కే. సురేష్ బాబు ఆధ్వర్యంలో తన సిబ్బందితో పాటు కొత్త భానకచర్ల గ్రామము, బి సీ,కాలనీలోని గుండ్రాళ్ళ శివుడు %వా/శీ% గుండ్రాళ్ళ లింగన్న, కొత్త భానకచర్ల గ్రామము, పాములపాడు మండలం అను అతను ఇంటి ముందర ఒక తెల్లటి ప్లాస్టిక్ సంచి పెట్టుకొని, ఇంటి ముందర నిలబడి మద్యం బాటిల్లు అమ్ముకుంటూ వుండగా, ఎస్ఐ అయిన నేను నాసిబ్బంది సహాయముతో అదుపులోనికి తీసుకొని పంచాయతీదారుల సమక్షంలో అతని వద్ద వున్న తెల్లటి ప్లాస్టిక్ సంచిని తెరిచి చూడగా అందులో ఆంద్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓల్డ్ అడ్మిరియల్ వైన్ వి స్ ఓ పీ బ్రాంది, క్వార్టర్ బాటీల్స్ (180 %ఎశ్రీ%) మొత్తము 79 బాటిల్లు వున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి లేకుండా అధిక మొత్తములో మద్యంబాటీల్లు కలిగి వుండుట మరియు అనుమతి లేకుండా గ్రామములో అమ్మట చట్టరీత్యా నేరము అని తెలిపి గుండ్రాళ్ళ శివుడును అరెస్టు చేసి 79 క్వార్టర్ బాటీల్స్ లను స్వాధీనము చేసుకొని, కేసు నమోదు చేసి, ఈ దినము అనగా 20.06.2025 వ తేదీన రిమాండుకు పంపడమైనది. ఈ సంధర్భంగా పాములపాడు ఎస్సై, పాత్రికేయుల సమావేశములో పాములపాడు మండలములో ఎవరుగని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి లేకుండా అధిక మొత్తములో మద్యంబాటీల్లు కలిగి వుండుట మరియు అనుమతి లేకుండా గ్రామములో అమ్మట చట్టరీత్యా నేరము అని తెలిపి ఎవరైనా అక్రమంగా మద్యము బాటీల్లు అమ్మిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అరెస్టు చేసి జైలుకు పంపుతాము అని హెచ్చరించడమైనది.